





పరిసరాల పరిశుభ్రత అవసరం

నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా ఈ నెల 17 వ తేదీ నుంచి అక్టోబర్ నెల 2 వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్వచ్ఛత హీ సేవ - 2025 కు సంబంధించి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం స్థానిక వి.ఆర్.సి మైదానం నుంచి గాంధీ బొమ్మ వరకు ర్యాలీని చేపట్టారు. ర్యాలీని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ జెండా ఊపి ప్రారంభించి అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలందరూబాధ్యత కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు, మున్సిపల్ పాఠశాలల ఎన్.సి.సి క్యాడెట్లు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టి.పి.ఆర్. ఓ వాసు బాబు, విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



'బంగారం' కాదు.. బతకనివ్వండి..!



ఇప్పటికీ పూరి గుడిసెల్లోనే గిరిజనులు

- అరకొర జీతాలు..
- ఆకాశన్నంటిన నిత్యావసర ధరలు ..
- పేదల కష్టం మద్యంపాలు
- పిల్లలు మాదకద్రవ్యాలకు బానిస
- నెల కుటుంబ పోషణే గగనం
- 1,19,602 బంగారు కుటుంబాలు
- 43,347 పి4లో చేరిక
- 7,459 మంది మార్గదర్శకులు

రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు పి4, బంగారు కుటుంబాల పేరా హడావుడి చేస్తుంది..ఇప్పటి వరకు 1,19,602 పి4 కుటుంబాలను గుర్తించింది..అందులో 43,347 మందిని దత్తత తీసుకున్నట్లు, అందుకు 7,459 మంది మార్గదర్శకులను ఎంపిక చేశారు. ఇది ప్రభుత్వం చెబుతోన్న లెక్కలు..పేదలు తమకు బంగారు కుటుంబం కాదు..మా బతుకులను మమ్మల్ని బతకనివ్వాలంటున్నారు...పేదల కష్టం మద్యంషాపులకు వెళుతోంది.. అడ్డూ అదుపు లేకుండా బెల్ట్ షాపుల ద్వారా ఇంటి వద్దకే మద్యం చేర్చుతున్నారు. ...అరకొర జీతాలు, నిత్యం పెరుగుతోన్న నిత్యావసర ధరలు అందుకోలేక.. పిల్లలకు ఉపాధి, ఉద్యోగాలు అవకాశం లేక...కొందరు మాదకద్రవ్యాలకు అలవాటు పడడంతో తల్లిదండ్రులు ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు..నెలనెలా కుటుంబాలు గడవడమే గగనమైపోతున్న సమయంలో ఎవరో వచ్చి మాకు బంగారు కుటుంబాలు తేవనవసరం లేదు.. మా బతుకులతో మమ్మల్ని బతకన్వండి ప్రాధేయ పడుతున్నారు..

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఒకప్పుడు జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇప్పుడు తాజాగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బిపిఎల్ కుటుంబాలను దిగువనున్న వారిని ఆయా ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడ్డవారు చేయూత నివ్వడానికి పి4, బంగారు కుటుం బాలు పథకం తీసుకొచ్చింది. ఇందుకోసం గ్రామ సచివాల యాలను సందాన కర్తలుగా నియ మించింది. మార్గదర్శకులు పేరుతో జిల్లా వ్యాపితంగా 7,459 మందిని ఎంపిక చేశారు. ఆ కుటుంబాలకి అవసరమైన ఆర్థిక చేయూత, అవసరాలు , తీర్చి వారిని ఆర్థికంగా బలంగా తయారుచేయడం ఈ పథకం ఉద్దేశం...ఇంతవరకు బాగున్నా ఒక్కసారి కొంత నిధులిచ్చి సాయం చేయడం బాగానే ఉంటుందని, నిత్యం వారి ఆలనా..పాలనా మాకెందుకు అనే విమర్శలొస్తున్నాయి. . అధికారుల వత్తిడితో కొందరు మార్గదర్శకులుగా చేరుతున్నా ఇది ఎంతవరకు విజయవం తమవుతుందో చూడాలి. ప్రభుత్వ లెక్కల ప్రకారం నెల్లూరు జిల్లాలో 43 మండలాల పరిధిలో 769 సచివాలయాల్లో 1,19,602 పి4 కుటుంబాలను ఎంపిక చేశారు. ఇందులో 3,16,330 మంది సభ్యులుండగా, ఇప్పటి వరకు 43,347 కుటుంబాలను 7,459 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారు. ఇంకా 75,887 కుటుంబాల దత్తత తీసు కోవాల్సి ఉంది. ఇది ఇప్పటి వరకు కాగితాలకే పరి మితమైంది. పేదలను ఆర్థికంగా బలంగా తయారు చేయడమే ఈ పథకం ఉద్దేశం.

పేదల కష్టం మద్యంపాలు..!

పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు ఆర్థికంగా ముందుకు పోవడం కంటే రోజు రోజుకు వెనక్కి వెళుతున్నాయి. ఎక్కువ మంది భవన నిర్మాణ



ప్రభుత్వ పథకాలు తెలియవు... దరి చేరని గిరిజనులు

రంగ కార్మికులుగా, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులుగా, పరిశ్రమల్లో చిన్న చిన్న ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. కొందరు రోజు కష్టం చేసి సాయంత్రానికి మద్యం షాపులు ముందు బార్లు కడుతున్నారు. కష్టపడ్డ సొమ్ముల్లో కనీసం 30 నుంచి 40 శాతం మద్యానికి తగలేస్తున్నారు. ఒకవైపు పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోన్న జిల్లాలో ఇప్పుడు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు అరకొర జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. సుమారు రూ.15 వేల వరకే ఎక్కువ మందికి చేతి కందుతోంది. ఈ జీతాలు నెలకి వచ్చే సరికి కొందరు అప్పులు చేసిపెడుతున్నారు. . నిత్యం పెరుగుతోన్న ధరలు ఓవైపు, పెరగని జీతాలు ఓవైపు, కష్టపడిన సొమ్ము మద్యం షాపులకు పెట్టడం మరో వైపు.. మద్యం షాపులు దూరంగా ఉంటే దగ్గరగా ఊర్లో రెండు , మూడు బెల్ట్ షాపులు అందుబాటులో ఉంచుతున్నారు. ఈ పరిస్థితుల్లో నిరుపేదలు ఆర్థికంగా ఒక్క అడుగు ముందుకు వేయలేకపోతున్నారు. ఈవిషయాలను అధ్యయనం చేసి, పేదలకు ఏం చేయాలనే ఆలోచన లేకుండా కేవలం ఎవరో వస్తారు...ఏదో చేస్తారనే ఆశ పుట్టించడం పట్ల పేదల్లో వ్యతిరేకత కనిపిస్తోంది..

బంగారంలా బతకనివ్వండి...!

నెల్లూరు జిల్లా ఇటీవల కాలంలో క్రైమ్ రేటు భారీగా పెరుగు తోంది. ఇందులో 90 శాతం మంది 18 నుంచి 25 సంవత్సరాల యువకులే ఉంటు న్నారు. నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో 20 మంది హత్యకు గురయ్యారు. గంజాయి, హెరాయిన్ , నాటు సారా వంటి మత్తుపదార్థాలకు కేంద్రంగా మారింది. పోలీసులు కొంత దాడులు చేసి పట్టుకుంటున్నారు. ఇంజినీరింగ్ కాలేజీలోనూ దందా కొనసాగుతుందనే విమర్శలు న్నాయి. ఎక్కువ మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులే ఈ వలలో ఉన్నారు. ఇంజినీరింగ్ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాద్‌తోపాటు విదేశాలకు వెళుతుండగా, డిగ్రీ, ఇంటర్, చదువుకున్న కొందరు యువకులకు ఏలాంటి ఉపాధి, ఉద్యోగాలు దొరక్క ఖాళీగా ఉంటూ మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారనే సమాచారం. జిల్లాలో పరిశ్రమలు రావడం లేదు. ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం లేదు. కృష్ణపట్నం వంటి చోట వేలాది మంది ఉద్యోగాలు కొల్పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం ఎక్కువ మంది టీ పాయింట్ వద్ద ఖాళీగా కూర్చొని కహనీలు వేసుకుంటున్నారు. పని లేక ఓ వైపు, చెడు వ్యసనాలకు అలవాటు పడిన ఈ పరిస్థితులు చూస్తున్న ఎందరో తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారు. దీనిని అధ్యయనం చేసి, కుటుం బాల్లో వెలుగు నింపాల్సిన ప్రభుత్వాలు దీనిని పక్కన పెట్టి పి4 , బంగారు కుటుంబం పేరా ఉద్ధరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందనే విమర్శలున్నాయి. పేదల జీవితాల్లో వెలుగు నింపడానికి కనీస వేతనాలు దక్కడం, నిత్యావసర ధరలు తగ్గించడం, మద్యానికి బానిసలై, అనారోగ్యంతో , ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చూడడం, పిల్లలకు ఉద్యోగం, ఉపాధి కల్పన చేయడంతోనే బంగారు కుటుంబాలు వెలుస్తాయి తప్ప... ఎవరో వచ్చి మాట సాయమో, మనీ సాయమో చేస్తే 'బంగారు కుటుంబాలు" కావనే విమర్శలు వస్తున్నాయి. మార్గదర్శకులు ఎక్కువ మంది ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

ఘోర రోడ్డు ప్రమాదం

సంగం మండలంలో నెల్లూరు- ముంబాయి జాతీయ రహదారిపై పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. పోలీసుల సమాచారం మేరకు.. ఏడుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు. ఎదురుగా వస్తున్న ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అక్కడకక్కడే మృతి చెందడంతో జెసిబిల సహాయంతో అతికష్టం పై బయటకు తీశారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాలు తరలించారు. మృతి చెందిన కుటుంబాలు నిరుపేదవారని, ఒక్కొక్కరికి రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

- కారును ఢీకొట్టిన టిప్పర్
- ఏడుగురు దుర్మరణం
- ఒకే కుటుంబానికి చెందిన పేదలు
- పేదలను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-సంగం

నెల్లూరు నగరం ముత్తుకూరు గేట్ సమీపంలోని గుర్రాలమడుగు సంఘం ప్రాంతానికి చెందిన తాళ్లూరు శ్రీనివాసులు తమ కుటుంబ సభ్యులు ఏడుగురితో కలిసి ఉదయం 10 గంటలకు నెల్లూరులో కారులో బయల్దేరారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతోన్న తమ సమీప బంధువులను పరామర్శించడానికి బయలుదేరారు. సంగం దాటిన తరువాత పెరమన వద్దకు రాగానే ఆత్మకూరు ప్రాంతంలోని ఇసుక రీచ్ నుంచి టిప్పర్ అతి లోడ్‌తో అతి వేగంగా రాంగ్ రూట్‌లో వచ్చి నేరుగా కారును ఢీ కొట్టింది. ఎపి 40 హెజి 0758 బొలేరో కారు మొత్తం టిప్పర్‌లోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా ఏడుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తాళూర్లు శ్రీనివాసులు (36) ఆయన బార్య తాళూర్లు రాధ (38) నగరంలోని రామ్‌జీ నగర్‌కు చెందిన శేషం సారమ్మ (40) ఇందుకూరుపేట గ్రామానికి చెందిన చల్లగుండ్ల లక్ష్మీ (40) చల్లగుండ్ల శ్రీనివాసులు (40) శేషం వెంగయ్య (30) కారు డ్రైవర్ కత్తి బ్రహ్మయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు, బంధువులు సంఘటనా స్థలం చేరుకున్నారు. బంధువులు , కుటుంబ సభ్యుల రోధనలతో ఆ ప్రాంతం శోక సంద్రంలో మునిగిపోయింది. సంగం పోలీసులు జెసిబి, క్రేన్ల సహాయంతో కారును బయటకు తీశారు . సుమారు నాలుగు గంటలపైన అతికష్టం మీద నుజ్జునుజ్జయిన మృతదేహాలను బయటకు తీశారు. టిప్పర్ డ్రైవర్ పరారయ్యారు.అధికారపార్టీ నేతలకు చెందిన ఇసుక లారీగా తెలిసింది. సంగం సిఐ వేమారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రోధిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు



కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలు

మంత్రులు దిగ్భ్రాంతి

సంగం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటనపై ఆత్మకూరు ఎంఎల్ఎ, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆనం రామనారాయణరెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఆత్మకూరు వద్ద జాతీయ రహదారిపై ప్రతి సారీ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నెల్లూరు నగరానికి చెందిన వారు మృతి చెండడంతో తప్పకుండా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.

రూ. 25 లక్షలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

నెల్లూరు నగరం ముత్తకూరు గేట్ సమీపంలోని గుర్రాలమడుగు సంఘానికి చెందిన దళిత, నిరుపేదలు. ఒకే కుటుంబానికి చెందిన వారని, ఆ కుటుంబానికి ఒకొక్కరికి రూ.25 లక్షలు పరిహారం అందించాలని ఆ ప్రాంత సిపిఎం కార్యదర్శి కాయం శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడకు వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిర్వహించే వరకు అక్కడే ఉన్న ఆయన పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని, అతివేగం, అధిక లోడ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :పబ్లిక్ హెల్త్ కార్మికులకు మెరుగైన వైద్యం అందేలా మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేసి వారికి వైద్య సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రిని కమిషనర్ ఆదేశించారు.నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పబ్లిక్ హెల్త్ విభాగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర్ పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, పబ్లిక్ హెల్త్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పార్కులో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, మూడు జెండాల సెంటర్, 13 వ డివిజన్ పాత మిట్ట పాలెం, బలిజ పాలెం, యలమ వారి దిన్నె, 14 వ డివిజన్ వేప దరువు ప్రాంతాలలోని మున్సిపల్ పార్కులను సందర్శించారు. పార్కులలో పచ్చదనం, క్రీడా పరికరాలు, ఆట వస్తువులు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి, అవసరమైన నిర్మాణ పనులను వేగవంతం చేసి, పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు వరల్డ్ విజిల్ వారి సహకారంతో కందుకూరు మండలం పాలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 21 మంది విద్యార్థులకు బుధవారం సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ ఎంఈఓలు ఎం.నాగ కుమార శర్మ, కే సుబ్బారెడ్డి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేశారు. పాలూరు, శ్రీరంగరాజపురం, మదన గోపాలపురం తదితర గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు.హెచ్ఎం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెరగాలి

ప్రజాశక్తి-కందుకూరు : వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, జిల్లా డివిఇఒ. బీవీ. కష్ణారెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం ఆయన కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు... కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి, అధ్యాపక బందంతో కలిసి నెల్లూరు జిల్లా డివిఇఓ బీవీ కష్ణారెడ్డిని దుశ్శాలు కప్పి ఘనంగా సత్కరించారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :సిఎం సహాయ నిధి ఆదపలో ఉన్నవారిని ఆదుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 30 మంది లబ్ధిదారులకు రూ. 16.14 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సా రెడ్డి కష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు సహా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరి గొండ గ్రామంలో ఉన్న జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానం హుండీని బుధవారం లెక్కించారు.దేవస్థాన చైర్‌పర్సన్, ధర్మకర్తల మండలి కో డూరు రాజేశ్వరి, కొరుటూరు ఆల యాల గ్రూపు కార్యనిర్వహణ అధి కారి పి. కవితల పర్యవేక్షణలో హుండీ లెక్కించారు. సిఇఒ తాతా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అన్నం రామచంద్ర య్య గౌడ్, కర్పూరపు శ్రీనివాసులు రెడ్డి, ఉప్పల కిశోర్ గౌడ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని రెండో సచివాలయం పరిధిలో 150 మంది మహిళలకు గుడ్లూరు వైద్య అధికారిని డాక్టర్ ఎల్ సాయి ప్రియాంక డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో గుడ్లూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా బుధవారం పంపిణీ చేశారు. క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది తోటి మహిళలు పాల్గొన్నారు.

19న సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి - లింగసముద్రం : సిఐటియు లింగసముద్రం మూడో మండల మహాసభ, 19న అంబేద్కర్ నగర్, అంగన్‌వాడీ సెంటర్లో జరుగుతుందని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు, ఏ మార్తమ్మ, సిహెచ్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చిస్తామన్నారు. భవిష్యత్‌లో చేసే ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కారిక్మకులు, స్వీపర్లు, భవన నిర్మాణ కార్మికులు పిఆర్ఎలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

లాడ్జీల నిర్వాహకులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, పట్టణ ఎస్ఐ శివనాగరాజు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లాడ్జి ఓనర్లకు కొన్ని ముఖ్య సూచనలు పోలీసులు చేశారు. అందులో భాగంగా కందుకూరులోని ప్రతి లాడ్జిలో రిజిస్టర్లు తప్పక నిర్వహించాలన్నారు. లాడ్జిలలో బస చేయుటకు వచ్చిన వారి వద్ద నుండి గుర్తింపు కార్డును చూసిన తర్వాతే వారికి రూము కేటాయించాలన్నారు.మైనర్లకు లాడ్జిలో రూములు కేటాయించ వద్దన్నారు. లాడ్జిలలో పేకాట, వ్యభిచారం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిం చకుండా చూసుకోవాలన్నారు. ప్రతి లాడ్జిలో విధిగా సిసి కెమెరాలు ఉండాల న్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.



'ఇంటూరి'ని కలిసిన భాస్కరరావు

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వడ్డెర వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన దేవళ్ళ భాస్కరరావు బుధవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు..దేవళ్ళ భాస్కరరావు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన ఇంటూరి నాగేశ్వరరావుకి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, జనసేన పార్టీ నాయకులకు హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారుజనసేన నాయకులు కొణిదెల శ్రీను, మూలగిరి శ్రీనివాసులు, అయ్యప్ప, అడపా శీను తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : అధికారులు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాట పట్టించాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ చెన్నకేశవులు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి. పొనుగోటి మౌనిక అధ్యక్షా నా ఎంపీడీవో నరేంద్రదేవ్ ఆధ్వర్యంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు చేసిన మరల మళ్లీ మళ్లీ చేస్తున్నారని ఏపీఓ దయాసాగర్ను ప్రశ్నించారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న విధ్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భగా ప్రత్యేకాధికారి చెన్నకేశవులు మాట్లాడుతూ సభ్యులు అడిగిన సమస్యలను సకాలం లో పరిష్కరించాలని తెలిపారు. మండలంలోని జరుగుతున్న అభివద్ధి పనులను ఎంపీడీఓతో కలిసి పరిశీలిస్తానని తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అం దుబాటులో ఉంటూ సేవలను అందించాలని తెలిపారు. ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర వడ్లమూడిజయమ్మ, సర్పంచ్లు దేగా వెంకటేశ్వర్లు, చెన్నిబోయిన ఓబులుకొండయ్య, ఇరపని సతీష్ ఎంపీడీఓ నరేంద్రదేవ్, ఏఓ శేషారెడ్డి, వైద్యాధికారి శివశిద్దప్ప, ఎంఈఓ మాల్యాదిరెడి. యు ఆర్ డి నారాయణరావు ఆర డబ్లుఎస్ ఏఈ నాయబ్ రసూల్, డిప్యూటీ తహసీలార్ మదుసూదన్రావు, సిడిపిఓ ఉషారాణి వెలుగు ఏపిఎం శ్రీనివాస్, పోకూరు పశువైద్యాధికారి సుధాకర్, పిఆర్ ఏఈ శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి చెన్నకేశవులు

'ప్రకాశం'లో రక్తదాన అమృత్ మహోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : "రక్తదానం మహాదానం" అన్న మానవతా నినాదంతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం బుధవారం ఘనంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న "రక్తదాన్ అమృత్ మహోత్సవం 2.0" లో భాగంగా, కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ శిబిరం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సమాజ సేవలోనూ ముందుంటారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ ప్రగతితో పాటు మానవతా విలువల్లోనూ ముందంజలో ఉండాలన్నారు. ఏరియా హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ డి. విజయ్ కుమార్ రెడ్డి, సిబ్బంది నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. ఎడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, అన్ని డిపార్ట్మెంట్ హెడ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదాన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



ప్రకాశం కాలేజీలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం

ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి

నెల్లూరు కార్పొరేషన్ : నగరంలో ఇంకను ట్రేడ్ లైసెన్స్ పరిధిలోకి రాని వ్యాపార లావాదేవీలను గుర్తించాలని, ట్రేడ్ లైసెన్స్ విధించి ఆ వ్యాపారస్తులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ నందన్ సిబ్బందిని ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లను ఉద్దేశించి మాట్లాడారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో 2025-2026 ఏడాదికి గాను మిగిలిన సీట్లకు నాలుగో విడత ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.వి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు వెబ్ సైట్ ద్వారా ఈనెల27 సాయంత్రం 5:00 గం:లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.వివరాలకు 9704018584 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : మండలంలోని దప్పలంపాడు పంచాయతీలోని వెంకటేశ్వరపురం గ్రామంలో ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఒ మాధవి లత ఆదేశాల మేరకు పోషకాహారంపై అవగాహన జరిగింది. సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడారు. చిన్నపిల్లలకు .శిశువులకు పౌష్టికాహారమైన .మునగాకు. కరివేపాకు. ఆకుకూరలు. కోడిగుడ్లు. పాలు .అలాగే అనేక రకాల పౌష్టిక ఆహారాన్ని ఏ విధంగా అందించాలా వివరించారు.గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఉలవపాడు :వీరేపల్లి గిరిజన కాలనీలో శ్రీతీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం మహా పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కి ముఖ్యఅతిథి గా సిడిపిఓ డి మాధవి లత పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ కె రమాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు.సర్పంచ్ సుమలత, ఏఎన్ఎం విజయ, సచి వాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్స్, గర్భవతులు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



గుడ్లూరు రూరల్లో..

లింగసముద్రం :8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం మండలంలోని చిన్నపవని గ్రామంలోని సచివాలయంలో బుధవారం నిర్వహించారు. ఐవైసిఎఫ్ కార్యక్రమం నిర్వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం గురించి వివరించడం జరిగింది. పౌష్టికాహారాన్ని వండి తల్లులకు చూపించారు. సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడారు. అనంతరం అంగన్వాడీ కేంద్ర ద్వారా ఇస్తున్న పాలు గుడ్డు, నూనె, బాలామతం వంటివి గర్భిణీలకు అందజేశారు. ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ శ్రీనివాసులు సూపర్వైజర్ రాధాదేవి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కంప్యూటర్లు బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధునికీకరణలో భాగంగా ఆలయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు యూనియన్ బ్యాంక్ తమ సామాజిక బాధ్యతలో భాగంగా రెండు నూతన కంప్యూటర్లను, డబ్బులు కౌంటింగ్ చేసే అధునాతన మిషన్‌ను బుధవారం రాత్రి కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆలయ సిబ్బందికి అందజేశారు.యూనియన్ బ్యాంక్ డీజీఎం రవికుమార్, ఏజీఎం శ్రీనివాస్ సీనియర్ మేనేజర్లు సురేష్ రెడ్డి, హరికష్ణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : వలేటివారిపాలెం సొసైటీ అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. వలేటివారిపాలెంలో సొసైటీ అధ్యకులు గుత్తా మహేశ్వరరావు ప్రమాణ స్వీకరణకి బుధవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ వలేటివారిపాలెంలో తమ సొంత గ్రామంగా బావించి అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెలిపారు అనంతరం నూతన సొసైటీ అధ్యకులు గుత్తా మహేశ్వం ́రావును ఎంఎల్ఎ నాగేశ్వరరావు సత్కరించారు. టుబాకో బోరు ఉపాధ్యక్షులు గుత్తా వాసు బాబు టిడిపి నాయకులు చాలా శ్రీనివాసులు, వలేటి నరసిం హం, పోన్నగంటి రామయ్య వైద్యాధికారి శివశిద్రప్ప, పరిటాల, భాస్కర్ సాధు శ్రీలత, గుత్తా కాండయ్య, వలేటి శ్రీధర్ నాయుడ, కాకుమాని ఆంజనేయులు వలేటి మధుసూధర్రావు, కొంక రమేష్ శని వరపూ మాల్యాద్రి లక్షీనరసింహం, ప్రగడ శ్రీనివాసులు ఉన్నారు.

రక్త దాతల గ్రూపు వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు :రక్త దాతల వాట్సాప్ సమూహం 9వ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం కందుకూరు జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలవద్ద జరిగిన రక్త దాన శిబిరం,రక్త దాన ప్రోత్సాహకులకు సన్మానం కార్యక్రమం జరిగింది. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇటీవల మరణించిన అరుదైన ఎబి నెగెటివ్ గ్రూప్ రక్త దాత నత్తా భానుకిరణ్ చిత్రపటానికి సబ్ కలెక్టర్, కందుకూరు డివిజన్ డీఎస్పీ సిహెచ్‌వి సుబ్రమణ్యం పూల దండ వేసి నివాళులు అర్పించారు. రోగులకు అవసరమైన అరుదైన గ్రూపుల రక్తం ఇచ్చి కాపాడుతున్నారని సబ్ కలెక్టర్, డిఎస్‌పి అభినందించారు. ఇంకా కందుకూరు సిఐ అన్వర్ బాషా మాట్లాడారు.

ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రణభేరి ప్రచార యాత్ర నెల్లూరు జిల్లా పొదలకూరులో ప్రారంభించుకొని బుచ్చిరెడ్డిపాలెం పురవీధులలో దాదాపు 70 మంది యుటిఎఫ్ కార్యకర్తలు, నాయకులు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక విధాలుగా నష్టపోయారన్నారు. ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేస్తూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులతో పాఠశాలల్లో పిల్లలకు చదువు చెప్పే పరిస్థితి లేకుండా ఉందన్నారు. అనేక రకాల యాప్లతో పాఠశాలలో బోధనకు ఆటంకం జరుగుతుందని వెల్లడించారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు మినహాయింపు ఇవ్వాలని,ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సి కమిషన్ నియమించి, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి వల్లకొలను మల్లికార్జునరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, కోశాధికారి మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు శ్రావణ్ కుమార్, బాలరాగయ్య, నాగిరెడ్డి, ఖాజావలి,శైలజ, జమీర్ అహ్మద్,మండల నాయకులు కృష్ణ మోహన్, హజరత్ బాబు, గోపి ప్రసాదు, వేణు,కార్యకర్తలు పాల్గొన్నారు.



బుచ్చిలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

12వ పిఆర్సి కమిషనర్ ను వెంటనే నియమించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారంఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15వ నుంచి 19వ తేదీ వరకు రణభేరి కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ రణభేరి కార్యక్రమం ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్దకు చేరుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు,, రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు లు మాట్లాడుతూ రాష్ట్రంలో సమస్యలపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా ఏ ఒక్క సమస్యకు చెప్పుకోదగ్గ పరిష్కారం లభించలేదని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వివి శేషులు , జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి ఏం.గంగాధర్, హెచ్ మోహన్ ప్రసాద్ , బాల రాగయ్య, వెంకటేశ్వర్లు, మురళీధర్,ఖాజావలి, 4 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో

పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: సమాజంలో ప్రతి పౌరుడిని పరిశుభ్రత కార్యక్రమంలో ప్రోత్సహించే విధంగా చేయాలని ఇన్ఛార్జి కమిషనర్ డి. మాధవి అన్నారు. బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వారు చేపట్టిన "స్వచ్ఛత హీ-సేవ" కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి మున్సిపాలిటీలో "స్వచ్ఛ ఉత్సవ్ -2025" అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారు.

ఘనంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-అనంతసాగరం: స్థానిక బస్టాండ్ సెంటర్ లో వెలసి ఉన్న శ్రీ హజరత్ మష్కర్ అలీషా ఖాదరి సాహెబ్ 15 వ గంధమహోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు..ఈసందర్భంగా గంధం సాని సాహెబ్ ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా మేళ, తాళలతో, ఫకీర్ల జరాబులతో బయలుదేరి దర్గాకు చేరింది అనంతరం ఫాతేహా నిర్వహించి మాషఉ్కర్ బాబా సమాధికి గంధం లేపనం చేశారు..

సిఎస్ఆర్ నిధులతో గ్రామాలు అభివృద్ధి

ప్రజాశక్తి-ముత్తుకూరు: పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యంగా గిరిజన కుటుంబాలకు సహకారం అందిస్తున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ముత్తుకూరు మండల కేంద్రం జెడ్పి హైస్కూల్ ప్రాంగణంలో భవిత రిసోర్స్ సెంటర్ నూతన భవన కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రారంభించారు. సిఎస్ ఆర్ నిధులతో నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేకమైన స్కూల్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు.

సిఎస్ఆర్ నిధులతో జీవన భృతి

ప్రజాశక్తి-ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్టు ప్రభావిత గ్రామాల ప్రజల సమస్యను పరిష్కరించండి ప్రతి కుటుంబానికీ సిఎస్సార్ నిధుల నుండి నెలకు 3000 రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం పంపిణీ చేయాలంటూ సిపిఎం నాయకులు బుధవారం మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ విషయాన్ని మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంకయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా అనేక అంశాలను కరపత్రంలో పొందుపరిచారు.

మహిళలకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లలు శ్రేయస్సు కోసం ప్రధాని నరేంద్ర మోడీ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మహిళలు పలు వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ చేసుకోవచ్చన్నారు. మహిళలు ఆరోగ్య సంరక్షణ ను మెరుగుపర్చడం, మరింత మెరుగైన వైద్యసేవలుఅందించి కుటుంబాలను బలోపేతం చేయడంముఖ్య ఉద్దేశ్యం.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-జలదంకి: అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతోనే ఆరోగ్యం ముడిపడి ఉందని అన్నవరం పంచాయతీ కార్యదర్శి రేవతి పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో స్థానిక ఎంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం పోషణ మహా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ కార్యదర్శి రేవతి, మహిళా పోలీస్ విజయలక్ష్మిలు పాల్గొని ప్రసంగించారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

ప్రజాశక్తి-జలదంకి: తమకు ఉద్యోగ భద్రత కల్పించి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గోపాలమిత్ర సభ్యులు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను అభ్యర్థించారు. బుధవారం గోపాలమిత్ర ఉదయగిరి నియోజకవర్గం పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జలదంకిలో ఎమ్మెల్యే కాకర్లకు తమ సమస్యల పరిష్కారం కోసం గోపాలమిత్ర సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. సుదీర్ఘ కాలంగా తమ సేవలందిస్తూ వస్తున్నామని అయితే తమ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చాదంగా ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు.

విట్స్‌లో రక్తదాన్ అమృత్ మహోత్సవ్

ప్రజాశక్తి-కావలి : రక్తదాన్ అమత్ మహోత్సవ్ 2.0 సందర్భంగా విట్స్ లో బుధవారం రక్తదాన శిబిరం స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన్ అమృత్ మహోత్సవ్ నిర్వహించారు. 2.0 ను పుర స్కరించుకొని విట్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ అఫీసర్ డా. మధుకర్ పర్యవేక్షణలో కావలి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించ బడిన ఈ రక్తదాన కార్యక్రమంలో విద్యార్థులు స్వంచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో డొక్టర్ ఇమ్రాన్.సూపర్వైజర్ పద్మజ, తమ వైద్యసేవలందించారు.

దుర్గం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

ప్రజాశక్తి - ఉదయగిరి : ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి పరుస్తామని జిల్లా పర్యాటక శాఖ అధికారి ఉషశ్రీ చెప్పారని ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధి ఎండి ఖాజా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక కార్యాలయంలో బుధవారం ఆమెను కలిసి దుర్గం అభివృద్ధి గురించి అభ్యర్థించగా రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకంపై దష్టి పెట్టి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను గుర్తించి అభివద్ధి పర్చేందుకు ప్రణాళికలను సిద్ధపరుస్తోందన్నారు.

కండ్రిగలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని పొంగూరు కండ్రిగలో ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ మాలకొండయ్య ఆధ్వర్యంలో నెల్లూరు స్మార్ట్ విజన్ ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మా ఆసుపత్రిలో కుట్లు లేకుండా చిన్న రంధ్రం ద్వారా శుక్లం ఆపరేషన్లు, చిన్న పిల్లల కంటి వైద్య సేవలు, 18సంవత్సరాలు పై బడినవారికి కళ్ళ జోడు నుండి శాశ్వత విముక్తి కోసం లేసిక్ ఆపరేషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

నడికుడి - శ్రీ కాళహస్తి రైల్వే లైన్ భూ సర్వేలో అవకతవకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ భూ సర్వే జరిగిన క్రమంలో అవకతవకలు జరిగాయని ఆత్మకూరు పట్టణానికి చెందిన రైతులు అన్నారు. బుధవారం బాధిత రైతులు మీడియాతో మాట్లాడుతూ పట్టణం లోని బైపాస్ రోడ్డు లో ఉన్న రవితేజ కళ్యాణ మండపం వెనకవైపున ఉన్నటు వంటి రైతులు నడికుడి -శ్రీకాళహస్తి రైల్వే లైన్ భూ సర్వేలో జరిగిన అవకతవక కంటు దాదాపు 25 మంది రైతులు నష్టపోతున్నారు.భూ సర్వేలో పొందుపరిచిన సర్వే నెంబర్ల పొరపాటు జరిగినటువంటి రైతులు మంచి గలపాటి హజీరీ బాబు సింగ్ సర్వేనెంబర్ 1175/2, 1-93 సెంట్లు, 1175-1,1-00 ఎకరం దాదాపు 2-93సెంట్లువీళ్ళ పొలం అయితే,వీళ్ళ పొలం పక్క పొలం రైతు అయినటువంటి చాంద్ బాషా అనే పేరుతో రెండు ఎకరాలు తప్పుగా పడింది, అలాగే భారతి భాయ్ అనే పేరు మీద 50 సెంట్లు తప్పుగా పడి, నష్టపోయిన రైతుకు ఒక ఎకరా మాత్రమే చూపిస్తుంది.వేరొక రైతు కి పదాల మీనమ్మ సర్వే నెంబర్ 1182 /5ళ్లూ1, 1182/ 6ళ్లూ2,1257/1 దాదాపు ఒక ఎకరా 68 సెంట్లు ఆమె కి పొలం ఉండగా సర్వేలో 1ఎకరాపోతుంది, ప్రభుత్వ లిస్టులో 50 సెంట్లు పోతున్నట్లుగా చూపిస్తుంది. ఈ విధంగా దాదాపు1175 సర్వే నెంబర్ నుంచి 1196 సర్వే నంబర్ దాక అన్ని అవకతవకలు జరిగి నష్ట పోయిన రైతులు చెర్లో రామిరెడ్డి, చాంద్ భాషా, చెర్లో మహేశ్వరి, దేవరాల వేణుగోపాల్ రెడ్డి, షేక్ నసీమా, షేక్ బాబు, చెర్లో శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, గొరవరపు రమణారెడ్డి, చెర్లో రవీంద్రారెడ్డి, చెర్లో వెంకటేశ్వర రెడ్డి, చెర్లో ప్రసూన, చర్లో శ్రీనివాసులు రెడ్డి, తోట కిష్టయ్య, దగ్గుబాటి వెంకటేశ్వర్లు, దగ్గు మాటి పద్మా రెడ్డి, మిస్సమనేని రామచంద్రారావు, మిస్సమనేని కష్ణారావు, పఠాన్ మజార్ రైతులందరూ జరిగిన భూ సర్వేలో అవకతవకల వలన నష్టపోయారు. రెవెన్యూ, భూ సేకరణ అధికారులు అందరూ కలిసి జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకొని ,మాకు మరలా భూసర్వే చేసి, సేకరిస్తున్న పొలాలకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న రైతులు

మట్టి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి మర్రిపాడు

మండలంలోని నందవరం ఏపీ మోడల్ స్కూల్ లో 7 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు మట్టి సంరక్షణ పై అవగాహన సదస్సు ను స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్టి పరీక్ష కేంద్రం నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులుకె కన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులకు భూమిలో ఉన్న పోషకాలు వాటి విలువలు, అవి ఏ విధంగా మొక్కకు ఉపయోగపడతాయో వివరించారు. మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుంచే వ్యవసాయం గురించి అవగాహన ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రంఅధికారి రామ్మోహన్ మాట్లాడుతూ మట్టిని పొలం నుంచి సేకరించే పద్ధతులు, ఏ విధంగా పరీక్షకు సిద్ధం చేసి పంపించాలి, ఫలితాలు వచ్చినాక తెలుసుకోవలసిన విషయాలు గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎన్ కవిత, మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, సైన్స్ టీచరు శివ, గ్రామ సహాయకులు ప్రవీణ్ సాయి విద్యార్థులు పాల్గొన్నారు.

పేటలో విషాద ఛాయలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఇందుకూరుపేట అరుంధతీయవాడలో ఒక్కసారిగా విషాదచాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే బుధవారం ˇంగం మండలం, పెరమన గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో ఇందుకూరుపేట అరుంధతి వాడకుకు చెందిన చల్లగుంట్ల సీనయ్య(48) భార్య చల్లగుంట్ల లక్ష్మి (40)సం మతి చెందారు.వీరు మోరో ఐదు మందితో కలిసి కారులో ప్రయాణిస్తుండగా టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మత్యు వాత పడ్డారు. ఒకే ఇంటిలో భార్యాభర్తలు చనిపోవడంతో ఇందుకూరు పేటలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.మృతులకు చందు ప్రియ, విశ్వంత్ ఇద్దరు పిల్లలున్నారు. విషయం తెలియడంతో ఇద్దరు చిన్నారులు కన్నీరు మున్నీరయ్యారు.



సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - ఉదయగిరి : మండల ప్రధాన సమస్యలపై జరగాల్సిన సర్వసభ సమావేశం కు ముగ్గురు సభ్యులు పాల్గొనడంతో కోరం లేక జరగాల్సిన సమావేశాన్ని ఇన్చార్జి ఎంపీడీఓ సిహెచ్ పద్మజ వాయిదా వేశారు. ఇంతవరకు పరిష్కారం కానీ ప్రజా సమస్యలు వెంటనే జిల్లా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని బండగాని పల్లి ఎంపీటీసీ కాకు విజయ, రైతు సంఘ నాయకులు వెంకటయ్య స్థానిక స్త్రీ శక్తి భవనంలోని సమావేశ మందిరంలో బయిటాయించి తమ ఆవేదన వ్యక్తం చేశారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పాటూరు గ్రామ సచివాలయంలో బుధవారం సమాచార హక్కు చట్టం 2005పై మండల వ్యవసాయాధికారాణి టి. రజని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2005 నుంచి అమలులోకి వచ్చిన ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్కరూ తమకు కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చన్నారు.

హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు: మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరైతేనే పలు సమస్యలు పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉంటుందని మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసిం హురెడ్డి, మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తరలింపు వద్దు

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని జమ్మిపాలెం లోని పెన్నానది. పరివాహక ప్రాంతాల నుంచి అక్టోబర్ 10వ తేది వరకు ఇసుక తరలింపులు చేయరాదని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య తెలిపారు. జమ్మిపాలెం పరివాహక ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు.

ఘనంగా హిందీ భాష దినోత్సవం

ప్రజాశక్తి కోవూరు: కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి మాట్లాడుతూ హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించడం జరిగిందన్నారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడిందన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని విద్యార్థులు జాతీయ భాష అయిన హిందీ చదవడం, రాయడం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

యంత్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: కావలి పురపాలక సంఘ కమిషనరు జి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ట్రంకురోడ్డులో గల కంపోష్టు యార్డులో "విండ్రో కంపోష్టు తయారీ నిమిత్తం" నూతనంగా "చాపింగ్ మిషన్' "సీవింగ్ మిషన్"ను ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కావలి పురపాలక సంఘం చెత్త పై సమరం లో మరో ముందడుగు వేసిందన్నారు.కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టరు.ఎండి.బషీర్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్. బాబు, టిడిపి నాయకులు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ కనెక్షన్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కావలి: బుడగుంట దళితవాడలో మంగళవారం రాత్రి తొలగించిన దళితుల విద్యుత్ మీటర్లను బిగించాలని కోరుతూ బుధవారం ఆర్డిఒ ఎం. సన్నీ వంశీ కృష్ణకి బుడమగుంట దళిత కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బిల్లుల బకాయిపేరుతో బుడంగుంట దళితవాడలో తొలగించిన విద్యుత్ మీటర్లనుతక్షణమే బిగించాలని కోరారు. జి. అశోక్, డి. లోకేష్, జి. సాల్మన్, పి శివ, గణేష్, డి. మనోవర్ధన్, సి. రమేష్, పి. పవన్ దర్గాబాబులున్నారు.

ఎంఎల్ఎను కలిసిన ఆర్టిఒ

ప్రజాశక్తి-కావలి: కావలి ఆర్టిఒగా నూతనం గా బాధ్యతలు చేపట్టిన పి. మురళీధర్ బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తగు భద్రతా చర్యలు తీసుకోవాలని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కావలి: బ్రాహ్మణుడి వైద్యం కోసం కావలి బ్రాహ్మణ మహా సంఘం వారు రూ.12,232/-లు ఆర్థిక సహాయం అందజేశారు. చింతలపూడి సుబ్రహ్మణ్యం కి ఈ మధ్యనే యాక్సిడెంట్ అయ్యి ప్రవీణ్ హాస్పిటల్లో చేరి ఉన్నారు. వీరు బ్రాహ్మణ మహా సంఘాన్ని సహాయం చేయవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ మహా సంఘం కావలి తరఫున 12,232 రూపాయలు దాతల సహకారంతో సేకరించి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో నగదు అందజేశారు.

యూరియా బస్తాలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు: పట్టణంలోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, జెడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు బుధవారం యూరియా బస్తాలను పంపిణీ చేశారు. అదేవిధంగా సొసైటీ కార్యాలయంలో డి ఏ పి అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

లక్ష్మీ పురంలో భూసార పరీక్షలు

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం నెల్లూరు భూసార పరీక్ష కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కన్నయ్య ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఎరువులు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శి రామ్మోహన్, మదన్ మోహన్, వి ఏ ఏ దినేష్, రైతులు పాల్గొన్నారు.

8వ రాష్ట్రీయ పోషణ మాసం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: 8వ రాష్ట్రీయ పోషణ మాసం సెప్టెంబర్ 17నుండి అక్టోబర్16వరకు జరుగుతుంది. బుధవారం ఈ సపోషన్ భారత్, సాక్షం భారత్ మన ప్రధాన మంత్రి మోడీఢిల్లీలోఈకార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బ్రోచర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం బృందావనం కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 23 నుంచి అక్టో బర్ 3 వరకు నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు..కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పేటలో గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్పేట

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, అమ్మా జాన్ (దొరసానమ్మ) 252వ గంధమహోత్సవాన్ని పురస్కరిం చుకొని, ఏఎస్ పేటలో మెరుగైన వసతులు కల్పి స్తున్నా మని, సర్పంచ్ షేక్ జిలాని బాషా, షేక్ షరీఫ్ పత్రికా ముఖంగా తెలియ జేశారు. నిర్దేశించిన ప్రదేశాల్లో భక్తులకు షామి యానాలు, మంచినీటి సౌకర్యం వంటి ఏర్పాట్లు చేశారు.

ఎంపిడిఒగా చెంచమ్మ

ప్రజాశక్తి-దుత్తలూరు

మండల అభివృద్ధి అధికారిగా బుధవారం ఎల్ చెంచమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఆమె దగదర్తి ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ గా పని చేస్తూ ఉద్యోగోన్నతి పై ఆమె ఇక్కడికి బది లీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.